ప్రజాశక్తి
బుధవారం 7 మే 2025
5
శ్రీ సత్యసాయి



ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : డిఆర్ఒ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డిఆర్ఒ విజయ సారథి సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఒ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐజిఒ సయ్యద్ మౌలా, డీఎస్పీ విజయ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఒ, డిఐజిఒ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం 36, మధ్యాహ్నం 22 సెంటర్లలో పరీక్షలు జరుగుతాయన్నారు. కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్, లేబర్ అధికారి సూర్యనారాయణ, విద్యాశాఖ అధికారి లింగన్న, పోస్టల్ శాఖ అధికారి విజయ్, రవాణాశాఖ అధికారి హీనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

14 ఏళ్లకు ఓఎంసి తీర్పు

- ◆ తీర్పు వెలువరించిన సిబిఐ కోర్టు
- ◆ గాలి జనార్ధన్‌తోపాటు ఐదుగురికి జైలు
- ◆ సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఓబుళాపురం మైనింగ్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



దశాబ్ధకాలం పాటు సంచలనాలకు కేంద్ర బిందువైన ఓబుళాపురం మైనింగ్ వ్యవహారంపై కోర్టు తీర్పు వెల్లడైంది. ఇందులో ఐదుగురిని నిందితులుగా చేర్చి సిబిఐ కోరు మంగళవారం నాడు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డితోపాటు ఆయన సమీప బంధువు బివి.శ్రీనివాసరెడ్డి, ఆయన వ్యక్తిగత సహాయకుడు మోఫాజ్ అలీ ఖాన్, రిటైర్డు మైనింగ్ ఎండి రాజగోపాల్, ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్ సంస్థలపై శిక్షను ఖరారు చేయడంతోపాటు లక్షరూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో నిందితురాలుగానున్న తెలంగాణ రాష్ట్రం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలను నిర్ధోషులుగా ప్రకటించింది.

14 ఏళ్ల పాటు విచారణ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపింది. అప్పట్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఓఎంసి ఓ రాజకీయ విమర్శనాస్త్రంగా ఉండేది. అనంతపురం జిల్లా డీ.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామ సమీపంలో ఇనుప ఖనిజం ఉంది. ఈ ఇనుప ఖనిజం తవ్వకాల అనుమతి పొందిన ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్ 2004 నుంచి 2009 వరకు పెద్దఎత్తున తవ్వకాలు జరిపింది. అనుమతులకు మించి తవ్వకాలు చేపట్టి, తప్పుడు పత్రాలతో ఇతర దేశాలకు ఎగుమతి చేసిందన్న అభియోగాలున్నాయి. దీనిపై 2009లో ముఖ్యమంత్రిగా రోశయ్య ఉన్న సమయంలో విచారణకు సిబిఐకి అప్పగించారు. 2011లో ఈ కేసు విచారణ నిమిత్తం గాలి జనార్ధన్‌రెడ్డిని మొదటిసారి అరెస్టు చేశారు. అదే సంవత్సరంలో తొలి ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేసింది. ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మితోపాటు, మొత్తం తొమ్మిది మందిపై అభియోగాలతో ఈ కేసు నమోదు చేశారు. కేసు విచారణ క్రమంలో 2022లో శ్రీలక్ష్మిని నిర్ధోషిగా ప్రకటించారు. మరొకరు మృతి చెందారు. ఈ కేసును ఈ ఏడాది మేలోపు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు గడువు విధించింది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణ పూర్తయి మంగళవారం నాడు తుది తీర్పును వెలువరచింది.

ఓంఎసి లీజుల్లో అవకతవకలు

డీ.హీరేహాళ్ మండలం పరిధిలోని ఓబుళాపురం, మలపనగుడి ప్రాంతంలో మొత్తం ఆరు మైనింగ్ లీజులుండేవి. అందులో ఓబుళాపురానికి సంబంధించి మూడు లీజులుండేవి. అందులో ఒక లీజు 68.52 హెక్టార్లు కాగా, 39.50 హెక్టార్లు, 25.98 హెక్టార్లు లీజులిచ్చారు. ఇందులో అంతర గంగ కొండపైనున్న 68.52 హెక్టార్లలో మైనింగ్‌లో అక్రమాలు జరిగినట్టు విచారణలో తేలింది. సుమారు రూ.884.13 కోట్ల మేర అవకతవకలు జరిగినట్టు గుర్తించారు. ఇవి నిర్ధారణ కావడంతో ఐదుగురికి శిక్ష ఖరారైంది.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన, పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో మంగళవారం నాడు వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను ముఖ్యమంత్రి పరిశీలిస్తారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనవసర బ్యారికెడ్‌లను ఏర్పాటు చేయొద్దన్నారు. సభా ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందినవారే ఉండే విధంగా చూడాలన్నారు. 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గ నుంచి 10 మంది ఆయకట్టు రైతులు మొత్తంగా 3వేల వచ్చేవిధంగా చూడాలని పీడీ డీఆర్డీఏ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం, తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. అవసరం ఉన్నచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ, జాయింట్ కలెక్టర్

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఉరవకొండ : ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, గ్రామసభ వద్ద ఏర్పాట్లను ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. హెలిప్యాడ్ వద్ద త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అనంతపురం ఆర్డీవో, ఆర్అండ్‌బి ఎస్ఈలను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ బ్రిడ్జి వద్ద అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈకి సూచించారు. గ్రామసభ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్ ఆర్డీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కేశవ నాయుడు, శ్రీనివాస్, డిపిఒ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్అండ్‌బి ఎస్ఈ రాజగోపాల్, డిఎల్డివోలు లలితాబాయి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న పారా లీగల్ వాలంటీర్లు

కార్మికులకు సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-హిందూపురం

అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలూ కల్పించాలని పలువురు కోరారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలకు కార్మిక చట్టాలపై మంగళవారం నాడు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు గోపాలకష్ణ, శశి కుమార్, చంద్రకాంత్, మార్గదర్శి మాళప్ప మాట్లాడుతూ గార్మెంట్ పరిశ్రమలో మహిళల హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. గార్మెంట్ పరిశ్రమలో పనిచేసే మహిళలు పురుషులతో సమానమైన పనికి సమానమైన వేతనం పొందాలన్నారు. పని ప్రదేశంలో వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నట్టు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలు చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమాన వేతన చట్టం ప్రకారం సమానమైన జీత భత్యాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, సుప్రజ, బ్యూటీషియన్ శ్వేత పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్ వాయిదా

ప్రజాశక్తి-హిందూపురం

రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించే నిమిత్తం ఈనెల 10వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ మెగా లోక్ అదాలత్ వాయిదా పడినట్లు అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ తెలిపారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జులై 5వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని న్యాయవాదులు, కక్షిదారులు గమనించాలని ఆమె సూచించారు.

పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ బదిలీ.?

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదను బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. కదిరి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ప్రహ్లాద ఉద్యోగోన్నతిపై 6 నెలల క్రితం పుట్టపర్తి కమిషనర్‌గా నియమితులయ్యారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రముఖ కవి, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

కళాశాలలో చదువుతున్న విద్యార్థినులను ప్రోత్సహించి, వారిలో ఉన్న సృజనను వెలుగులోకి తీసుకు రావాడాని కుముద్వతి పేరుతో కళాశాల మ్యాగజైన్ తీసుకు రావాడడం అభినందనీయమని ప్రముఖ కవి, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎస్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాల విద్యార్థులు రూపొందించిన కుముద్వతి (స్థానికంగా కుందేరు) కళాశాల మ్యాగజైన్ విడుదల కార్యక్రమం మంగళవారం నాడు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రగతి ప్రముఖ కథకులు, కవయిత్రి కావాడంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారిలో ఉన్నా కళలను, సృజనను వెలికి తీయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ సంచిక తేవడం మెచ్చుకో తగిన విషయం అన్నారు. కేవలం తెలుగులోనే కాక ఆంగ్లం, హిందీ, ఉర్దూ భాషల్లో కూడా విద్యార్థులతో కథలు, కవితలు, అనుభవాలు, వ్యాసాలు రాయించి, అందంగా గీసిన రంగుల చిత్రాలను కూడా మిద్రించిన పుస్తకం ఎంతో ఆకర్షణీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, అధ్యాపకులు శ్రీలక్ష్మి, శ్రీధర్, మశోధ దేవి, ప్రకాష్ రావు, భోజప్ప, సూపరిటెండెంట్ నరసింహులు పాల్గొన్నారు.



కళాశాల మ్యాగజైన్ విడుదల చేస్తున్న చిదంబరరెడ్డి తదితరులు

సమస్యలు పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు సిద్ధం : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు సిద్ధం అవుతావని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ తెలియజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పారిశుధ్య కార్మికులు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలు రకాలుగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టామన్నారు. అయినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయంగా కార్మికులకు రావలసిన హెల్త్ క్లైమ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు మతి చెందిన, 60 సంవత్సరాలు దాటిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఇప్పటివరకు బకాయి ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ నిధులను ఆయా సంస్థలకు జమ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ ఆరోగ్య అధికారి శోభన్ రెడ్డికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున, రామచంద్ర, రంగనాథ్, గుర్నాథ్, కవిత తదితరులు పాల్గొన్నారు.



హిందూపురంలో సమస్యలపై ఎంహెచ్ఒ శోభన్ రెడ్డికి వినతిని ఇస్తున్న నాయకులు

పుట్టపర్తి అర్బన్ : కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, మున్సిపల్ ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్ల యూనియన్, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన తెలిపి కమిషనర్ ప్రహ్లాదకు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్‌గా మార్చడానికి కుట్ర చేస్తోందన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 20వ తేదీ ప్రజా, కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. అందులో కార్మికులు పాల్గొంటున్నట్లు కమిషనర్‌కు సమ్మె నోటీసులు సమర్పించారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, ఆప్కాస్‌ను ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని, కనీస వేతనాలు అమలు చేయాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ల యూనియన్ నాయకులు నాగార్జున, నరసింహులు, పెద్దన్న, రామయ్య, గోవిందు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

- ◆ పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు
- ◆ కలెక్టర్ టిఎస్.చేతన్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించి పురోగతిపై మంగళవారం నాడు కలెక్టరేట్‌లో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిఇలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్‌లో సామూహిక గహప్రవేశం నిర్వహించి మూడు లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలనే ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. జిల్లాలో జూన్ 12వ తేదీ నాటికి 10,368 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉండగా 7020 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదన్నారు. గహనిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణానికి వేసవి అనుకూలంగా ఉన్నందున వారి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డీఈఈలు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా సంబంధిత మండల అధికారులు ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలో 8 మండలాలు గహ నిర్మాణంలో చాలా వెనకబడి ఉన్నాయని తెలిపారు. కదిరి అర్బన్, ధర్మవరం అర్బన్, లేపాక్షి, రామగిరి, సోమేందపల్లి, హిందూపురం, కొత్తచెరువు, సంబంధిత హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, లక్షలను అధిగమించే విధంగా కషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు టి.శంకర్ లాల్ నాయక్, జి.శ్రీనివాస్, బి.శివ కుమార్ నాయక్, కె.వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

టిడిపికి కార్యకర్తలే బలం : ఎమ్మెల్యే కందికుంట

ప్రజాశక్తి-గాండ్లపెంట

టిడిపి కార్యకర్తల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భరోసా ఇచ్చారు. స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కార్యకర్తలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపికి కార్యకర్తలు వెన్నముఖ అన్నారు. కార్యకర్తల సేవలు ఎనలేనివన్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో సీసీ రోడ్లు, కదిరి నుంచి ఎన్‌పి.కుంట వరకూ తారు రోడ్డు వేశామన్నారు. గ్రామాల్లో తాగనీటి సమస్య ఉంటే నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలి పారు. అనంతరం ప్రధాన అంగనవాడీ కేంద్రంలో నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికలకు ఎదురయ్యే సమస్యలు, విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, బాల్య వివాహాలు నిర్మూలన, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఒ జయంతి, తహశీల్దార్ బి.బాబురావు, ఎంపిడిఒ వెంకటరామిరెడ్డి, సూపర్వైజర్ పద్మావతి, లక్ష్మీదేవి, జేఈలు రెడ్డివరప్రసాద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య, వెంకటరమణారెడ్డి, సర్పంచులు ఎస్.రహంతుల్లా, ఎస్.శివప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట



శిక్షణలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

మహిళల సమగ్ర వికాసానికి ప్రత్యేక యాప్ : ఛైర్మన్

ప్రజాశక్తి-హిందూపురం

మహిళల సమగ్ర వికాసం కోసం ప్రభుత్వం మహిళాకాశం పేరిట ప్రత్యేక యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చిందని మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వ జ్యోతి ఆధ్వర్యంలో మహిళాకాశం యాప్‌పై మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక లావాదేవీల నిర్వహణతో పాటు కుటుంబాల వివరాలను ఈ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. యాప్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కు అనుసంధానం చేయడం వల్ల నేరుగా రుణాలను పొందే అవకాశం ఉందన్నారు. రూ 5 లక్షల లోపు రుణం పొందాలంటే పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న మిషన్ కోఆర్డినేటర్ ద్వారా మంజూరు చేస్తారని, రూ.20 లక్షల వరకు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లాగిన్‌లోనే రుణ అనుమతులు ఇస్తారన్నారు. శిక్షణ తీసుకున్న ఆర్పిలు మహిళా సంఘాల వారికి సమగ్రంగా వివరించి యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవనోపాదుల అధికారి వాసుదేవ రెడ్డి, జిల్లా ఐబి భవాని, డిఎంసి గంగులయ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, టిఎంసి రమాదేవి, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

కార్మిక చట్టాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. మే డే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని వేల్పుమడుగు క్రాస్ వద్ద ఉన్న జెఆర్ సిల్క్ యూనిట్‌లో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ కార్మికులకు చట్టం అమలు విషయంలో ఏదైనా సమస్య ఉంటే మాకు తెలియజేస్తే పరిష్కరిస్తామని తెలిపారు. చట్టపరంగా కార్మికులు జీవించాలని, కార్మిక చట్టం ప్రకారం అన్ని వసతులు, వేతనాలు ఉండాలన్నారు. క్రమశిక్షణ, చట్ట పరిధిలో జీవించినప్పుడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లేబర్ ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు, వాటి ఉపయోగాలు, ప్రభుత్వ పథకాల గురించి కార్మికులకు తెలిపారు. కార్యక్రమంలో లాయర్ బాలసుందరి, జెఆర్ సిల్క్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ జింకా రామాంజనేయులు, పారా లీగల్ షమీర్‌బాషా, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రికి వెళ్లనివ్వండి

పోలీసు అధికారులను కోరిన పెద్దారెడ్డి, అనంత

ముఖ్యమంత్రి పర్యటన తర్వాత పంపుతామన్న ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే అంశం జిల్లా పోలీసు అధికారుల దృష్టికి వెళ్లింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం శాంతిభద్రతల నేపథ్యంలో పెద్దారెడ్డిని తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతించలేదు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించి తాడిపత్రికి వెళ్లేలా అనుమతులు తెచ్చుకున్నారు. కోర్టు తీర్పు పత్రాలను తీసుకుని మంగళవారం నాడు వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డితో కలిసి ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పోలీసు ఉన్నతాధికారులకు హైకోర్టు తీర్పు పత్రాలను అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతిస్తామని ఎస్పీ వైసిపి నాయకులకు తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కలిసిన అనంతరం అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిలు విలేకరులతో మాట్లాడారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే అంశంపై పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడామన్నారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్యూరిటీ ఇచ్చి పెద్దారెడ్డిని తాడిపత్రికి పంపాల్సిన బాధ్యత ఎస్పీపై ఉందని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత తెలిపారు. కాగా ఈ నెల 8వ తేదీన తాను తాడిపత్రికి వెళ్లనున్నట్లు కేతిరెడ్డి పెద్దారెడ్డి పోలీసులకు వినతి ద్వారా తెలియజేశారు.

'ఆశా'లకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి-పెనుకొండ

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరంచాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీ చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొంటారని తెలుపుతూ మంగళవారం పట్టణంలోని యుపిహెచ్‌సిలో డాక్టర్ రిహానాకు సమ్మె నోటీ సు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే, తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, నాయకులు నాగరాజు, మహబూబ్‌బాషా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, అలివేలమ్మ, తులసి, లలిత, గౌతమి, సుకన్య, ఆనంద్, ఈశ్వరి పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీ చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో మండలంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొంటారని తెలియజేస్తూ ఆశా వర్కర్ల అనుబంధ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో పట్నం పిహెచ్‌సి డాక్టర్ ప్రమీలకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముస్తాక్, ఆశా వర్కర్లు అంజనమ్మ, గంగులమ్మ, నాగలక్ష్మి, రమాదేవి, సరస్వతి, సుగుణ, గాయిత్రి, రమణమ్మ, రెడ్డమ్మ పాల్గొన్నారు.



కదిరిలో వైద్యురాలికి సమ్మె నోటీసు ఇస్తున్న సిఐటియు నాయకులు, ఆశా వర్కర్లు

లేపాక్షి : ఈ నెల 20వ తేదీ జరిగే సమ్మెలో ఆశా వర్కర్లందరూ పాల్గొంటామని తెలియజేస్తూ ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ చిరంజీవికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ రాధమ్మ, పద్మ, సత్యవతి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : ఈ నెల 20వ తేదీ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆశా వర్కర్లు రూరల్ మండలంలోని దర్శనమల పీహెచ్సీలో వైద్యాధికారి దిలీప్‌కుమార్, సిహెచ్ఓ సాంబశివమ్మ, సూపర్వైజర్ రాజశేఖర్‌రెడ్డి, ఆశా నోడల్ ఆఫీసర్ జైతుమ్మికి ఆశా వర్కర్స్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పుష్ప, సుజాత, ఆదినారాయణమ్మ, సావిత్రమ్మ, భాను, బికాశా పాల్గొన్నారు.



ప్రధాని మోడీకి పోస్టుకార్డులు పంపుతున్న వాల్మీకి, బోయ సంఘం నాయకులు

ప్రధాని మోడీకి వాల్మీకుల పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి-కదిరి టౌన్

2019 ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లా మహాసభలో ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం వాల్మీకి, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి, బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సంఘం పట్టణ అధ్యక్షులు ఎస్.శాంతమ్మ ఆధ్వర్యంలో వాల్మీకి, బోయలు ప్రధానికి పోస్ట్‌కార్డులు పంపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు జల్లెన అంజనాదేవి, రాయలసీమ జిల్లాల కార్యదర్శి ప్రమీల, సుదర్శన్, సురేష్‌బాబు, నాగవేణి, నాగార్జున, వెంకటేష్, రమేష్, రాము పాల్గొన్నారు.

పెనుకొండ కోట, శాసనాలను కాపాడండి : మైనాస్వామి

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పెనుకొండ కోటలో అవసరమైన చోట్ల తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు శాసనాలను కాపాడాలని చరిత్రకారుడు మైనాస్వామి కోరారు. పెనుకొండ కోటలో గోడలపై ఉన్న శాసనాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కూలుతున్న కోట గోడలకు మరమ్మతులు చేయడమే గాక కనుమరుగవుతున్న శాసనాలను పరిరక్షించాలని భారత పురావస్తు శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పెనుకొండ కోట చరిత్రను తెలుపుతున్న అత్యంత ముఖ్యమైన శాసనం చెత్త కుప్పలో కలిసిపోతుంద న్నారు. పురపాలక సంఘం వారు శాసనం ముందే చెత్త కుప్ప వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఆ ప్రాంతాన్ని శుభ్రపరచి, శాసనం ఉన్నచోట కంచె ఏర్పాటు చేసి చరిత్రను తెలిపే సూచిక ఫలకం అమర్చాలని కోరారు. చారిత్రక ఆనవాళ్లు కనుమరుగుకాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై కూడా ఉందన్నారు. గోరంట్ల ఉరుసుకొలి వైపు గల కోట గోడను గతంలో లారీ ఢీకొనడంతో కూలడానికి సిద్ధంగా ఉందని, పలుచోట్ల కోటగోడ దెబ్బతిందన్నారు.

నూతన జడ్జికి న్యాయవాదుల సన్మానం

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ కోర్టుకు నూతనంగా వచ్చిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాకేష్‌కు మంగళవారం న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా పుట్టపర్తి నుంచి పెనుకొండకు బదిలీపై వచ్చారు. ఆయనకు సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి బుజ్జప్ప ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. జడ్జి వాసుదేవన్ మాట్లాడుతూ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలని, అందరూ కలిసికట్టుగా కోర్టును అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. అనంతరం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మాజీ బార్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో జడ్జిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కురుబ అశ్వర్థ, జనరల్ సెక్రటరీ గొల్ల లక్ష్మీనారాయణ, శర్మ, నాగిరెడ్డి రాయల్, జావీద్, గౌతమి, ప్రేమ, బాలాజీ, హరి పాల్గొన్నారు.



నూతన జడ్జిని సన్మానిస్తున్న న్యాయవాదులు

9న షాపింగ్ గదులకు వేలం

ప్రజాశక్తి-కొత్తచెరువు

మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ 11 షాపింగ్ గదులకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచి రాధా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 19వ తేదీ కొన్ని గదులకు వేలం పాట నిర్వహించగా బకాయిలు చెల్లించని కారణంగా కొన్ని గదులకు వేలం పాట నిర్వహించలేదు. మిగిలిన షాపులకు బకాయిలు చెల్లించడంతో వాటికి ఈ నెల 9వ తేదీ ఆయా గదులకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే వారు రూ. లక్ష డిపాజిట్, ఆస్తి సర్టిఫికెట్ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

కొండూరులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలోని కొండూరు గ్రామంలో మంగళవారం ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లను పరిశీలించారు. రచ్చ కట్ట వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. భూ తగదాలు ఉంటే రాజీ మార్గంలో పరిష్కారం చేసుకోవాలన్నారు. కక్షలు, కార్పణ్యాలు, ద్వేషం, తదితర వాటి జోలికి వెళ్లకూడదన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ షర్ఫుద్దీన్, సిబ్బంది జనార్దన్, తదితరులు పాల్గొన్నారు

ఎంఆర్‌పిఎస్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని తుంపర్తి గ్రామానికి చెందిన ఎపి ఎంఆర్‌పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్ సోమవారం అమరావతిలో ఎపిసిసి చీఫ్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. పరమేష్ కొన్నేళ్లుగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు అనుచరుడిగా కొనసాగు తున్నారు. రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి సానే ఉమారాణి ఆధ్వర్యంలో షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పరమేష్ తెలిపారు.

గౌనిపల్లిలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని గౌనిపల్లి జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఆర్ఎంపి కృష్ణమూర్తి, యువ సేవకులు మల్లెల రమేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పుట్టపర్తి అల్ట్రావిజన్ ఐ కేర్ డాక్టర్ బొగ్గు సురేష్ 35 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 15 మందికి కంటి అద్దాలు, 11 మందిని ఉచిత ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. శిబిరంలో అర్చకులు పంచరత్న సురేష్‌శర్మ, డీలర్ గౌడ్, శివ, నారాయణ, ఎస్ఎంసి ఛైర్మన్ రాజేష్, పంచాయతీ సెక్రటరీలు మల్లికార్జున, రామాంజనేయులు, వెలుగు సిసి సోమశేఖర్ పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

గుడ్డంపల్లితండాలో తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాలతో ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ చొరవతో మండలంలోని గుడ్డంపల్లి తండాలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. తండా వాసులు నీటి సమస్యను ఎంపిపికి వివరించగా ఆయన మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి ఆదేశాల మేరకు ఎంపిపి తండాలో బోరు వేయించగా పుష్కలంగా నీరు పడింది. ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పరిరక్షించాలని, చెట్లను పెంచాలని, ఇంకుడు గుంతలు తవ్వాలని, వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి నీటిచుక్కను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వంశీనాయక్, రవినాయక్, నాగభూషణ, కృష్ణమూర్తి, రాము, చంద్రమోహన్, శ్రీకాంత్, ప్రసాద్, అమీర్, చంద్ర, ఆది, ప్రసాద్, కాటమయ్య, భాస్కర్, మహేష్ పాల్గొన్నారు.



తాగునీటి బోరుకు పూజలు చేస్తున్న ఎంపిపి



విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తున్న గురుమూర్తి

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం అగ్రికల్చర్ సీడ్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురుమూర్తి విద్యార్థులకు నోట్స్, పెన్నులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న మూఢనమ్మకాలపై విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా గ్రంథాలయంలో ప్రతిరోజు వివిధ మనో వికాస కార్యక్రమాలు జరుగుతాయని, ప్రతి ఒక్కరూ విద్యార్థులకు సూచించారు.

ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తిలో మంగళవారం సత్యసాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సమాధి రోడ్డులోని ఈశ్వరమ్మ సమాధి వద్ద సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాలులో రాష్ట్ర సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రత్నాకర్ పలువురికి కుట్టు మిషన్లు, వికలాంగులకు వీల్ చైర్ కుర్చీలు, ప్లంబర్లకు పరికరాలు పంపిణీ చేశారు. పర్తి యాత్రకు వచ్చిన శ్రీకాకుళం జిల్లా భక్తులతో రత్నాకర్ కాసేపు గడిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



వికలాంగులకు వీల్ చైర్ కుర్చీలు అందిస్తున్న రత్నాకర్

భూ అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి-ముదిగుబ్బ

స్థానిక కస్తూరిబాయ్ కాలనీలో భూ అక్రమాలపై మంగళవారం మూడు ప్రత్యేక బృందాలు విచారణ చేపట్టాయి. కాలనీలోని క్రికెట్ స్టేడియం కబ్జాకు గురైందని అందిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణస్వామి, మండల సర్వేయర్ శివకుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెను కలిసిన విద్యుత్ ఎస్ఈ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇటీవల విద్యుత్ శాఖ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన సంపత్‌కుమార్ మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. నియోజకవర్గంలో చాలా మంది రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ విషయంలో ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని, లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం చూపాలని, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పల్లె ఎస్ఈని కోరారు.

భూములను కాజేసేందుకు భూస్వాముల కుట్ర

కాపాడాలంటూ మహిళా రైతుల వేడుకోలు

ప్రజాశక్తి-హిందూపురం

లేపాక్షి మండలం కొండూరు గ్రామ రెవెన్యూ పొలంలో తమ తండ్రి పేరు పై సర్వ హక్కులు గల 4 ఎకరాల సాగు భూమిని ఓ భూస్వామి దౌర్జన్యంగా కబ్జా చేసి మోసం చేశారని, అడిగితే మాపై దౌర్జన్యం చేస్తున్నాడని కొండూరు గ్రామానికి చెందిన మహిళా రైతులు రత్నమ్మ, ముత్యాలమ్మ తెలిపారు. మహిళా రైతులు వారికి జరిగిన అన్యాయంపై మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తమ తల్లిదండ్రులు స్వర్గీయ జోగి అంజనప్ప, ముత్యాలక్క అనే దంపతులకు తాము ఐదు మంది ఆడపిల్లలు సంతానం అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం న్యాతమ్మ, వెంకటరామిరెడ్డిలకు సంబంధించిన సర్వే నెంబర్ 165-3లో 4 ఎకరాల సాగుభూమిని మా తండ్రి జోగి అంజనప్ప కొనుగోలు చేశారన్నారు. తమ తండ్రి పేరుపై రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. 2024లో తమ తండ్రి మృతి అనంతరం నారాయణ రెడ్డి మా స్వాధీనంలో ఉన్న భూమిని కబ్జా చేశాడని తెలిపారు. ఇదేమని అడిగితే బెదిరస్తూ దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ రెడ్డి నుంచి తమకు రక్షణ కల్పించి, తమ భూమిని కాపాడాలని వారు వేడుకున్నారు.

ప్రజా సమస్యలపై స్పందించాలి

ప్రజాశక్తి-పెనుకొండ

వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములుయాదవ్ సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నగర పంచాయతీ పట్టణ పార్టీ సమావేశంలో 20 వార్డు కమిటీలు, 24 బూత్ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. సంస్థాగత ఎన్నికల నియమావళిని వివరించారు. నగర పంచాయతీ పరిధిలోని వార్డుల్లో వార్డు, బూత్, సోషల్ మీడియా కమిటీల్లో కుల ప్రాతిపదికన సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు. అన్ని కమిటీలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.

'పేద రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు'

ప్రజాశక్తి-పెనుకొండ

30 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదల నోట్లో మట్టి కొట్టొద్దు అని రైతులు వేడుకుంటున్నారు. బాధిత రైతుల కథనం మేరకు వివరాలు.. రొద్దం మండలంలోని కొత్తూరులో 30 ఏళ్ల క్రితం నాగరాజురావు, అతడి సోదరులు దాదాపు 25 మంది రైతులకు 64 ఎకరాల భూమిని అగ్రిమెంట్ ద్వారా విక్రయించారన్నారు. కొందరికి రిజిస్ట్రేషన్ కూడా చేయించార న్నారు. అందులో రైతులు బోర్లు వేసుకుని పంటలు సాగు చేస్తూ జీవిస్తున్నారన్నారు. అయితే ఆ భూమి విలువ పెరగడంతో భూ యజమానులు మధ్యవర్తి(బ్రహ్మానందరెడ్డి) చేత అనంతపురం నగరానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. దీంతో బ్రహ్మానందరెడ్డి పేద రైతులను బెదిరిస్తున్నారని వాపోయారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా ఎస్ఐ వారికే వంత పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భూ యజమాని ఇల్లు ముట్టడి

భూ యజమానులు కృష్ణారావు, లీలమ్మ పెనుకొండకు వచ్చారని తెలుసుకున్న రైతులు ఉదయం యజమాని ఇంటిని ముట్టడించారు. తమకు న్యాయం జరిగేంత వరకూ వెళ్లేది లేదనిచి అక్కడే బైఠాయించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు భూయజమానులు, రైతులను పెనుకొండ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. భూములు ఇప్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం అని రైతులు ఎస్ఐ వెంకటేశ్వర్లతో వాపోయారు. కోర్టులో ఉన్న కేసులను వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని, నెల రోజులు గడువు ఇవ్వాలని భూ యజమానులు కోరారు. దీంతో ఎస్ఐ ఇరు వర్గాలకు సర్దిచెప్పి పంపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు వెంకటగిరి పాలెం శ్రీనివాసులు, గోవిందు, పల్లవరాజు, రైతులు పాల్గొన్నారు.



భూమి యజమాని ఇంటి ముందు బైఠాయించిన రైతులు

న్యాయవాది భువన్ రిభుకు అరుదైన గౌరవం

ప్రజాశక్తి-పెనుకొండ

బాలల హక్కుల కార్యకర్త, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్(జెఆర్సీ) వ్యవస్థాపకులు భువన్ రిభు వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ మెడల్ ఆఫ్ ఆనర్‌ను అందుకున్న మొదటి భారతీయ న్యాయవాది అని సమతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 15 దేశాల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 70 దేశాల నుంచి 1500 మంది న్యాయనిపుణుల సమక్షంలో ప్రపంచ లా కాంగ్రెస్‌లో మెడల్ ఆఫ్ ఆనర్ అందుకున్న బాలల హక్కుల న్యాయవాది భువన్‌రిభుకు అభినందనలు తెలిపారు. భారతదేశంలో బాలల హక్కుల కోసం పనిచేస్తున్న 262 ఎన్జీవోలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. భారత దేశంలో ఇలాంటి గౌరవం దక్కిన మొట్టమొదటి న్యాయవాది రిభు అన్నారు.

తిప్పేపల్లిలో చేతి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని తిప్పేపల్లి గ్రామంలో మంగళవారం హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది అంజనరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల చేతి బోరు మరమ్మతులు చేశారు. గ్రామంలోని శ్మశానంలో ఉన్న చేతిబోరు చెడిపోయి 6 నెలలుగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అంజనరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో మెకానిక్ చాకలి ఈరన్న, గ్రామస్తులు పెద్ద వెంకటనారాయణరెడ్డి, సాకే కాశీ విశ్వనాథ్, గుంటకల నాగభూషణ, కృష్ణారెడ్డి, పాలన్న, రాజారెడ్డి, బేడుదూరు నారాయణస్వామి, చిన్న కేశప్ప పాల్గొన్నారు.

కేతిరెడ్డిని కలిసిన గంగాధర్

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

రూరల్ మండలంలోని ఓబులనాయనపల్లి గ్రామానికి చెందిన గడిపూటి గంగాధర్‌నాయుడును నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షుడిగా నియమించారు. దీంతో గంగాధర్ మంగళవారం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకగా కలిసి గజమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు.

భూసార పరీక్ష తప్పనిసరి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని చిగిచెర్ల గ్రామంలో చేపట్టిన మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని మంగళ వారం ఏవో ముస్తఫా పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ రైతులందరూ వేసవికాలంలో తప్పనిసరిగా మట్టి నమూనాలు సేకరించి పరీక్ష చేయించాలని సూచించారు. భూసార ఫలితాలను బట్టి ఎరువులు వినియోగించుకోవాలని, తద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీలవుతుందన్నారు. వారి వెంట సర్పంచి బాబయ్య, గ్రామ ఉద్యాన సహాయకుడు భార్గవ్, రైతులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

ముదిగుబ్బ : మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ సూచించారు. శిక్షణ 3 నెలల పాటు ఉంటుందని, ఆసక్తి కలిగిన మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉచితంగా కుట్టుమిషన్ అందజేస్తారని తెలిపారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

పావగడ : పట్టణంలోని కుమారస్వామి కాలనీలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుదేష్‌బాబు, ఉపాధ్యక్షుడు ఆర్.హనుమంతరాయప్ప, మాజీ అధ్యక్షుడు రాజేష్, సభ్యుడు ఎన్.రవి, సిడిపిఒ సునీత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు

ప్రభుత్వాలు వెంటనే ఆర్‌డిటి సంస్థ విదేశీ నిధులకు సంబంధించిన ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరిం చాలని వైసిపి మండల కన్వీనర్ శ్యాం సుందర్‌రెడ్డి, నాయకులు వాల్మీకి శంకర్, ఎం. నారాయణ, రెడ్డప్పరెడ్డి డిమాండ్ చేశారు. వారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్‌డిటి సంస్థ 50 ఏళ్లకు పైగా రాయలసీమ ప్రజలకు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తుంద న్నారు. అలాంటి సంస్థకు బిజెపి ప్రభుత్వం విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, రామాంజనేయులు, పెద్దన్న, చంద్రయుడు, నారాయణస్వామి, బళ్లారి బాబు, మధు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-నల్లచెరువు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిలరెడ్డి కదిరి పట్టణ, మండల అధ్యక్షులను నియ మించి నియామక పత్రాలను కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కెఎస్.షానవాజ్‌కు పంపారు. షానవాజ్ మాట్లాడుతూ కదిరి పట్టణ అధ్యక్షుడిగా షేక్ అల్లాబకాష్, కదిరి రూరల్-మీసాల నాగేంద్ర, తలుపుల-అబ్దుల్ మునాఫ్, తనకల్లు-తోపు పారేసు, గాండ్లపెంట-చంద్ర శేఖరనాయక్, నల్లచెరువు-బాబా ఫకృద్దీన్‌లను నియమించినట్లు తెలిపారు. నూతన అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మంచిని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యా యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎపి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమీవుల్లా, డిసిసి ప్రధాన కార్యదర్శి జైనుల్లా, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు జాబివుల్లా, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్, నాగరాజు, వెంకటరమణ, సురేంద్ర, షబ్బీర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈ నెల 3, 4 తేదీల్లో ఒంగోలు జిల్లా మార్కాపురంలో జరిగిన 54వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ పోటీల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. టోర్నమెంట్‌లో ఈ పాఠశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ జట్టులో విద్యార్థులు ఓంశ్రీ, వినీత, లేఖన, ఫర్హాన్, శాలిని పాల్గొన్నారు. వీరు జాతీయ స్థాయి పోటీల్లో సైతం రాణించాలని ప్రిన్సిపల్ రమేష్‌బాబు, పిడి అజీమ్‌బాషా, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అధికారులు బాధ్యతగా పని చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పావగడ

అధికారులు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ సూచించారు. పట్టణంలోని తాలూకా పంచాయతీ హాలులో ఏర్పాటు చేసిన మొదటి త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని, దళారులను నియంత్రించాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే ప్రయోజనాలను దళారుల జోక్యం లేకుండా నేరుగా రైతులకు అందజేయాలన్నారు. గ్రామీణ తాగునీటి విభాగం అధికారిణి కావ్య మాట్లాడుతూ జెజెఎం పనులు దాదాపు పూర్తయ్యాయని, నీటి సమస్య లేదన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునీత మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, కొన్ని చోట్ల స్థలాల కొరత ఉందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వరదరాజులు, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి జానకిరామ్, ఉపాధి హామీ అమలు కమిటీ ఛైర్మన్ పాపన్న, అధికారులు బసవలింగప్ప, బాబు, ఇంద్రాణమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మధుగిరి మారెమ్మ ఉత్సవాలు

హిందూపురం : హిందూపురం పట్టణంలోని కట్టకింద వాల్మీకి వీధిలో గల మధుగిరి మారెమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు దీపాల మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో మూలవిరాట్ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి అధ్యక్షులు వెంకటరమణప్ప, వైటిపి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఆదినారాయణప్ప, రాయల్ గోపాల్, ఆకులు సూరి, వైటిపి రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి దళిత సంఘం నాయకుల సత్కారం

పుట్టపర్తి రూరల్ : ఎస్పీ వి.రత్నను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో దళిత సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించారు. జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిపినందుకు ఎస్పీకి ఎబిసిడి అవార్డు దక్కింది. దీంతో ఎపి ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఎస్పీకి అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లోచర్ల నరసింహులు, పెడపల్లి రంగప్ప, పైపల్లి నరసింహులు, ఆటో యూనియన్ నాయకులు ఎస్.మారుతి, వెంకటరాముడు, సంజీవ్, రామయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సాయం

హిందూపురం : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ జర్నలిస్టుకు పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు రూ. 10 ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ తరపున రూ.10 వేలు మొత్తం రూ. 20 వేలు చెక్కు రూపంలో జర్నలిస్టు గోపాల్‌కు మంగళవారం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయునికి ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీనివాసులకు హిందూపురం ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు రియాజ్, నందకుమార్ పాల్గొన్నారు.

స్టూడియోలో చోరీ

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఫొటో స్టూడియోలో చోరీ జరిగినట్లు బాధితుడు బాబా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాలు.. సోమవారం రాత్రి ఫొటో స్టూడియో షట్టర్ మూసివేసి వెళ్లానని, మంగళవారం ఉదయం వచ్చి చూడగా దుకాణానికి వేసిన తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించానన్నారు. హార్డ్ డిస్క్, రూ. 20 వేల నగదు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

బావిలో శవమై తేలిన బాలుడు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండలంలోని దాసరివాండ్లపల్లిలో సోమవారం అదృశ్యమైన బాలుడు అఖిల్(7) మంగళవారం గ్రామానికి సమీపంలోని బావిలో శవమై తేలినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల దృష్ట్యా ప్రతి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లల కదలికపై దృష్టి సారించి, వారిని ఓ కంట కనిపెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రైల్వే స్టేషన్ పరిసరాల్లో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు... మంగళవారం ఉదయం హిందూపురం పట్టణంలోని రేషం కాలనీ, రెండవ కాలనీకి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పక్కన చెట్లపొదల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. రైలు ట్రాక్ దాటేటప్పుడు రైలు ఢీకొని మరణించినట్లు తెలుస్తోందన్నారు. ఘటన జరిగి నాలుగైదు రోజుల కావడంతో మృతదేహం గుర్తు పట్టడానికి వీల్లేకుండా ఉందన్నారు. మతుడు ఐదు అడుగులు ఎత్తు, చామన ఛాయ రంగు, తెలుపు నలుపు వెంట్రుకలు, తెల్ల షర్టు, తెల్ల బనియను, నీలము రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు.